


# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 255

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

ఆదివారం 18 ఫిబ్రవరి 2024

# వైసీపీ నేతలు అడ్డం వస్తే తొక్కుకుంటూ పోతాం

## ఇంకొల్లు బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు







**బాపట్ల,కలంకౌంటర్ :** సీఎం జగన్ ఒక సైకో అని ఏపీను చెరబట్టి వ్యవస్థలను నాశనం చేశారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. శనివారం ఇంకొల్లు బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. 'రా ..కదిలి రా' అన్న పిలుపుతో పర్చూరు పోటెత్తిందని చెప్పారు. ఒక వైపు తెలుగుదేశం..మరో వైపు జనసైన్యం చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో గెలుపు మనదేనని, అసలు అనుమానమే లేదని చెప్పారు. జగన్ రెడ్డి పర్చూరు పౌరుషం చూడాలని సవాల్ విసిరారు. జగన్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైందని, ఇంకా 52 రోజులే మిగిలి ఉన్నాయని చెప్పారు. 52 రోజుల తర్వాత టీడీపీ - జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని తెలిపారు. వైసీపీ నేతలు అడ్డం వస్తే తొక్కుకుంటా పోతాం.. ఆగేదే లేదని హెచ్చరించారు. వైసీపీను భూ స్థాపితం చేయడానికి సిద్ధమా అని కేడర్‌ను అడిగారు. రాముడికి కూడా కష్టాలు తప్పలేదని అన్నారు. రాజకీయాలను జగన్ కలుషితం చేశారని.. అలాంటి వ్యక్తిని ఓడించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. నీ పని, నీ పార్టీ పని ఫినీష్..ధైర్యం ఉంటే పరదాలు కట్టుకుని తిరగడం కాదు..స్వచ్ఛంధంగా వచ్చిన ప్రజలను చూడు. జగన్ నీకు ఇవే చివరి రోజులు. పర్చూరు సభను చూస్తే నీకు రాత్రులు నిద్ర రాదు. నీ డబ్బు సంచులు.. నీ దౌర్జన్యాలు...నీ అధికార దుర్వినియోగం..అక్రమ కేసులు ఆపలేవు. ప్రజల్లో నీ పాలనపై కసి, తిరుగుబాటు కనిపిస్తోంది. పోలీసులు పారాహుషారుగా ఉండాలి. పోయే ప్రభుత్వాన్ని మోస్తే మునిగిపోయేది మీరే. చట్టాన్ని గౌరవించండి. ఖాకీ దు-స్తులు వేసుకున్న మీరు మళ్లీ ప్రజల మన్ననలు పొందేందుకు పని చేయాలి. మేము మీటింగ్ పెడితే అడ్డుకుంటావా... పిచ్చి జగన్ రెడ్డి. పర్చూరు మీటింగ్‌తో సైకో ప్యాంట్ తడిచిపోయింది. పర్చూరు సభ కోసం భూమి ఇచ్చిన కౌలు రైతు వెంకట నారాయణను అభినందిస్తున్నాం. ఒక బకాసురుడిని పర్చూరు పంపాడు. పులివెందుల నుంచే నీ పతనం మొదలవుతుంది. నా రాజకీయ అనుభవం ముందు జగన్ ఒక బచ్చా... జగన్ తండ్రే నాకు భయపడ్డాడు...అలాంటి



బచ్చాకు నేను భయపడను. నన్ను పని చేయకుండా చేయడం నిన్ను పుట్టించిన వాడికి కూడా చేతకాదు. తండ్రిని అడ్డం పెట్టుకుని రూ. 43 వేల కోట్లను జగన్ దోచుకున్నాడని సీబీఐ, ఈడీ చెప్పింది. ఎంత దోచుకున్నా ఈ మనిషిలో మార్పు రాలేదు. ఊరూరు తిరిగాడు. మీకు ముద్దులు పెట్టాడు.. తల నిమిరాడు.. మీరు కరిగిపోయి ఓట్లు వేశారు. మిమ్ములను అడ్డుకుం టాడు.. కాళ్లు పట్టుకుంటాడు. ఆ తర్వాత మీ కాళ్లు లాగేస్తాడు. ల్యాండ్ , శ్యాండ్, వైను, మైను ఏది దొరికినా వదిలి పెట్టడు ఈ బకాసురుడు. జగన్‌కు ఉదయం అల్పాహారం ఇసుక, మధ్యాహ్నం భోజనం మైన్స్, రాత్రికి జే బ్రాండ్ మద్యం కావాలని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

**రౌడీయిజం చేస్తే ఊరుకునేది లేదు :** రాష్ట్రవ్యాప్తంగా పులివెందుల పంచాయితీ చేస్తావా? మీరు చొక్కాలు మడతపెడితే మా వాళ్లు కుర్చీలు మడతపెడతారు అంటూ సీఎం జగన్ ను హెచ్చరించారు. ఆనాడు నేను అనుకుని ఉంటే జగన్ పాదయాత్ర చేయగలిగేవాడా? అని చం ద్రబాబు ప్రశ్నించారు. రాజకీయాల ముసుగులో రౌడీయిజం చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేసే వాలంటీర్లను తాము అభినందిస్తామని, కానీ వైసీపీకి సేవ చేసే వాలంటీర్లపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని అన్నారు. టీడీపీ వచ్చాక పేదలను ఆదుకుంటామని, రెండు సెంట్ల స్థలం ఇచ్చి, ఇళ్లు కట్టించి ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

**పర్చూరు రాజకీయాలు రాష్టానికే స్టడీ కేస్ వంటివి :** పర్చూరు రాజకీయాలు రాష్ట్రానికే స్టడీ కేస్ వంటివి. వైసీపీ అధికారంలోకి వచ్చాక పర్చూరులో కబ్జాలు, రౌడీయిజం, దాడులు చేశారు. పర్చూరులో దొంగ ఓట్లు నమోదు చేసి గెలుద్దామని భావించారు. 14 వేల ఫారం-7 దరఖాస్తులు పెట్టారు. కానీ పర్చూరులో మా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హీరోలా పోరాడాడు. ఏలూరి సాంబశివరావు వల్ల ఆమంచి ఇంటికి..కథ కంచికి చేరింది. పర్చూరు గ్రానైట్ వ్యాపారులపై కేసులు పెట్టి వేధించారు. అధికారులు వైసీపీ మూకలతో వెళ్లి గ్రానైట్ వ్యాపారులను బెదిరించారు. గొట్టిపాటి రవికుమార్ కు రూ.3 వేల కోట్ల జరిమానా విధించారు. ఇక, బాపట్ల ఎంపీ ఉన్నాడు. కబ్జాలు, బెదిరింపులు, సెటిల్మెంట్లు..ఇవే అతడికి తెలిసింది. చెరుకు తోటలు కాల్చడం తప్ప బాపట్ల ఎంపీకి ఏం తెలుసు? అమరావతి రోడ్లపై మట్టిని కూడా దొంగిలించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు మీకు రియల్ సినిమా చూపిస్తారు.

**జగన్ ఆ బటన్ ఎందుకు నొక్కలేదో :** బటన్లు నొక్కుతున్నానని చెప్పే జగన్ మద్యపాన నిషేధంపై ఎందుకు బటన్ నొక్కలేదు? అధికారంలోకి వస్తే వారం రోజుల్లో సీపీఎస్ రద్దు అన్నారు. మరి ఆ బటన్ ఎందుకు నొక్కలేదు? వైసీపీ పాలనలో ఏటా రూ.30 వేల కోట్ల ఆదాయం తగ్గింది. జగన్ పాలనలో ప్రజల తలసరి ఆదాయం పడిపోయింది. రైతును రాజు చేయడం టీడీపీ-జనసేన ప్రభుత్వానికే సాధ్యమన్నారు.

# 'జీఎస్ఎల్వీ-ఎఫ్14' ప్రయోగం విజయవంతం



**శ్రీహరికోట,కలంకౌంటర్ :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్(శ్రీహరికోట) నుంచి శనివారం సాయంత్రం 5.35 గంటలకు జీఎస్ఎల్వీ-ఎఫ్14 వాహక నౌక ఇన్సాట్-3డీఎస్ ఉపగ్రహాన్ని నింగిలోకి మోసుకెళ్లింది. 18.46 నిమిషాల అనంతరం 2,275 కిలోల బరువు ఈ ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇన్సాట్-3 డీఎస్‌ను వాతావరణ పరిశీల నలను మెరుగుపరచడానికి, భూమి, సముద్ర ఉపరితలాలను పర్యవేక్షించడానికి రూపొందించారు. తద్వారా వాతావరణ అంచనా, విపత్తు హెచ్చరిక వ్యవస్థలను మెరుగుపరుస్తుంది. ప్రస్తుతం కక్ష్యలోని ఇన్సాట్-3డీ, ఇన్సాట్-3డీఆర్ ఉపగ్రహాలతో కలిసి ఇది పనిచేస్తుంది. ప్రయోగం విజయవంతం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తలు, సిబ్బందికి ఛైర్మన్ సోమనాథ్ అభినందనలు తెలిపారు. ఇన్సాట్-3డీఎస్‌తో భూ, సముద్ర వాతావరణంపై కచ్చిత మైన సమాచారం అందుతుందన్నారు. జీఎస్ఎల్వీ-ఎఫ్ 14 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఈ వాహక నౌక 2,275 కిలోల బరువు గల వాతావరణ ఉపగ్రహం ఇన్‌శాట్-3డీఎస్‌ను నిర్ణీత కక్ష్యలో ప్రవేశ పెట్టింది. తిరుపతి జిల్లా సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి ఇవాళ సాయంత్రం 5.35 గంటలకు దీనిని ప్రయోగించారు. పదేళ్ల పాటు ఈ ఉపగ్రహం సేవలందించనుంది. గతంలో ప్రయోగించిన ఇన్‌శాట్%--%3డీ, ఇన్‌శాట్%--%3డీఆర్ ఉపగ్రహాలకు కొనసాగింపుగానే ఇన్‌శాట్ %--%3డీఎస్‌ని పంపించారు. సుమారు 2,275 కిలోల బరువైన ఇన్‌శాట్%--%3డీఎస్ ఉపగ్రహంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పేలోడ్లున్నాయి. ఈ పేలోడ్లు వాతావరణ అంచనా, విపత్తు హెచ్చరికల కోసం మెరుగైన వాతావరణ పరిశీలన, భూమి, సముద్ర ఉపరితలాల పర్యవేక్షణ విధులను చేపడతాయి.

**జీఎస్ఎల్వీ ఎఫ్14 గ్రాండ్ సక్సెస్ : సీఎం జగన్ హర్షం**

జీఎస్ఎల్వీ ఎఫ్14 రాకెట్ ప్రయోగం విజయవంతంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇన్‌శాట్ 3డీఎస్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేర్చిన ఇస్రో బృందాన్ని సీఎం అభినందించారు. భవిష్యత్‌లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని సీఎం ఆకాంక్షించారు.

# డయేరియా ప్రబలుతుంటే...ప్రభుత్వాన్ని నిర్లక్ష్యం కమ్మేసింది

- ముగ్గురు మృతి చెందినా తాగునీటి సరఫరా లోపాలను సరిదిద్దేవారే లేరు
- రూ.1400 కోట్ల వార్షిక బడ్జెట్ ఉన్న గుంటూరు కార్పొరేషన్లో రక్షిత నీటి సరఫరా కూడా చేయలేకపోతున్నారు
- గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో అతిసార వ్యాధి బాధితులను పరామర్శించిన జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



**గుంటూరు,కలంకౌంటర్ :** గత వారం రోజులుగా గుంటూరు నగరంలో ప్రజలు అతిసార వ్యాధి బారినపడి సుమారు 200 మందికిపైగా ఆస్పత్రి పాలైతే వైసీపీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమీ లేవు. ఈ ఒక్క రోజే 15 మంది వరకు బాధితులు వచ్చినట్లు వైద్యులు, సిబ్బంది చెబుతున్నా ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు సరైన స్పందన లేదు. ప్రజలు ఆపదలో ఉన్నపుడు రాజకీయాలకు అతీతంగా పాలక వర్గం వేగంగా స్పందించాలి. యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం దీనిపై పూర్తిస్థాయిలో బాధ్యత తీసుకోవాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గుంటూరు నగరంలో గత కొద్దిరోజులుగా కలుషిత నీరు తాగడం వల్ల వివిధ ప్రాంతాల్లోని ప్రజలు అతిసార వ్యాధి బారిన పడి వాంతులు, విరేచనాలతో వరుసగా గుంటూరు సర్వజన ఆస్పత్రిలో చేరుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న మనోహర్ సమస్య తీవ్రం కావడంతోపాటు, మరణాలు నమోదు అవుతుండటంతో శనివారం గుంటూరు సర్వజన ఆస్పత్రికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. బాధితులతో, వారి కుటుంబ సభ్యులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. అందుతున్న వైద్యం గురించి ఆస్పత్రి వైద్యులు, సిబ్బందితో మాట్లాడి బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుల ఆరోగ్యం గురించి వాకబు చేశారు. జాగ్రత్తగా ఉండాలని తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వద్ద విలేకరులతో నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "రూ.1400 కోట్ల బడ్జెట్ ఉన్న గుంటూరు నగరపాలక సంస్థ నీటి సరఫరా విషయలో ఎక్కడ లోపాలున్నాయో ఇప్పటి వరకు గుర్తించలేదు. బాధితులు రోజురోజుకూ పెరుగుతున్నారు. ప్రభుత్వం నుంచి తూతూమంత్రపు స్పందన తప్ప, సమస్యను పరిష్కరించేలా ప్రయత్నం జరగకపోవడం విచారకరం. వెంటనే ప్రభుత్వం స్పందించి గుంటూరు నగరంలో ఇంటింటి సర్వే చేపట్టాల్సిన అవసరం ఉంది. మిగిలిన వారికి తగిన వైద్యం అందించాలి. ఆస్పత్రికి రాకుండా ఇళ్ల వద్దనే చికిత్స తీసుకుంటున్న వారి కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను వెంటనే ఏర్పాటు చేయాలి.



# తలాతోక లేని తీర్మానంతో కులగణన ఎలా చేస్తారు?

**● బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



**హైదరాబాద్,కలంకౌంటర్ :** తలాతోక లేని తీర్మానాన్ని ఆమోదించి కులగణనను ఏ విధంగా చేస్తారని భారత జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ కులగణన ఎప్పటిలోగా పూర్తి చేస్తారు ? ఎలా చేస్తారు ? ఏ సంస్థ ద్వారా కులగణన చేయిస్తారు ? బడ్జెట్ లో అందుకు కేటాయించిన నిధులెంతా ? కులగణన లక్ష్యాలేంటి ? అన్న అంశాలపై ప్రభుత్వం తీర్మానంలో స్పష్టత ఇవ్వలేదని ఎండగట్టారు. కులగణన తీర్మానం కంటితుడుపు చర్యగా మభ్యపెట్టే విధంగా ఉందని ధ్వజమెత్తారు. తలాతోక లేని తీర్మానం చేయడం పట్ల తాము తీవ్ర నిరసన తెలియజేస్తున్నామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ లో తన నివాసంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన చారి, పొన్నాల లక్ష్మయ్యతో కలిసి ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. బీహార్, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించి నిధులు కేటాయించడమే కాకుండా కులగణన పూర్తి చేయడానికి నిర్ణీత గడువును విధించాయని గుర్తు చేశారు. దాంతో బీహార్ లో బీసీల మొత్తం రిజర్వేషన్లను ఆ రాష్ట్ర ప్రభుత్వం 75 శాతానికి పెంచగలిగిందని, ఎంబీసీలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, బీసీలకు అదనంగా 28 శాతం కల్పించి 43 శాతానికి పెంచిందని వివరించారు. కాబట్టి బీసీ కులగణనకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీ సబ్ ప్లాన్ కు కూడా చట్టబద్ధత కల్పించాలని, బీసీలకు ఏటా రూ. 20 వేల కోట్లు కేటాయించాలి సూచించారు. అందరికీ ఆరాధ్య దైవమైన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సబ్ ప్లాన్ కు అతీగతీ లేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉన్నట్లు కనిపించడం లేదన్నారు. కౌన్సిల్ లో తాము ప్రశ్నిస్తే కూడా మంత్రులు జవాబు చెప్పలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి బీసీ వ్యతిరేక చరిత్ర అని మండిపడ్డారు. మండల్ కమిషన్ సమయంలో పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా మాట్లాడదారని చెప్పారు. 2011లో యూపీఏ ప్రభుత్వం రూ. 4500 కోట్లు ఖర్చు చేసి దేశవ్యాప్తంగా కులగణన చేసిందని, కానీ నివేదిక మాత్రం బయటపెట్టాలని తెలిపారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఇప్పుడు బీసీల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. తమ లాంటి వాళ్లం ప్రశ్నిస్తే బీసీలు ఇప్పుడే గుర్తోకొచ్చారా కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తున్నారు, మరి రాహుల్ గాంధీకి బీసీలు ఇప్పుడే గుర్తుకొచ్చారా ? అన్నది చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధ్యత లేకుండా మాట్లాడుతుండడాన్ని ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఒకే కుటుంబ దగ్గర ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా తప్పుబట్టారు. 2011లో దేశవ్యాప్తంగా చేపట్టి కులగణన వివరాలు గాంధీ కుటుంబం దాచిపెట్టుకుందా ? అని ప్రశ్నించారు. కులగణన చేసిన తర్వాత మూడేళ్ల పాటు యూపీఏ అధికారంలో ఉండిందని అయినా ఆ నివేదికను బహిర్గతం చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకుచితమైన వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. ఇచ్చిన హామీలనే అమలు చేయాలని తాము అడుగుతున్నామని, ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం, బడ్జెట్ లో ఏటా రూ. 20 వేల కోట్లు కేటాయించడం, కులగణన వంటి హామీలను గుర్తు చేస్తున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లో యూత్, ఎస్సీ, ఎస్టీ, రైతు డిక్లరేషన్ల గురించి కూడా ప్రశ్నిస్తామని, కానీ బీసీ అంశాలు కాలపరిమితితో కూడడుకున్నవి కాబట్టి ఇప్పటి నుంచే డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలంటూ,కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ప్రతిపక్షంలో లేదని, ఇంకా ప్రశ్నిస్తూ కాలయాపన చేస్తామనుకుంటే ప్రజలు ఊరుకోబోరని హెచ్చరించారు. ప్రభుత్వం ఉన్నది పరిష్కరించడానికని, బీసీ అంశాలపై బీసీ నాయకులను పిలిచి మాట్లాడి పరిష్కార మార్గాలను అన్వేషించాలని ప్రభుత్వానికి సూచన చేశారు. అసెంబ్లీ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన్ చారి మాట్లాడుతూ... బ్రిటీష్ హయాంలో 1931లో చివరిసారిగా కులగణన జరిగిందని, కానీ స్వతంత్ర భారత దేశంలో వెనుకబడిన వర్గాల లెక్కలు తీయకపోడం దారుణమన్నారు. బీసీలకు రావాల్సిన న్యాయపరమైన వాటా రావాలని పదేపదే అడుగుతున్నా కూడా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కులగణన తీర్మానానికి అన్ని పార్టీలు మద్దతు పలికినా కూడా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వ్యంగ్యంగా మాట్లడడం శోచనీయమన్నారు. కులగణనపై అనేక అనుమానాలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందే కులగణన ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. కులగణనకు చట్టబద్ధత కల్పించి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ.... దేశంలో కులాలు, పరిపాలన, ఆత్మగౌరవం ప్రాధమిక హక్కుగా గుర్తించి ఆ దిశగా చర్యలు చేపట్టింది కేవలం కేసీఆర్ యేనని స్పష్టం చేశారు. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పరిపాలించిన కేసీఆర్ అన్ని వర్గాలకు అన్యాయం చేశారని, సామాజిక కోణంలో ఆలోచించి బీసీలకు గణనీయమైన రాజకీయ అవకాశాలు ఇచ్చారని అన్నారు. యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ గట్టు రామచందర్ రావు మాట్లాడుతూ..... పూలేని గౌరవించాలన్న ఇగింత జ్ఞానం కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశం తీర్మానంలో లేదని చెప్పారు. మాటలు చెప్పి మభ్యపెట్టేలా తీర్మానం ఉందని ఆరోపించారు. కులగణనకు చట్టబద్ధత కల్పించాలని అన్నారు. కులగణనపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు బొల్ల శివశంకర్, తాడూరి శ్రీనివాస్, రాజారాం యాదవ్, ఆలకుంట్ల హరి, కోల శ్రీనివాస్, ఆర్వీ మహేందర్ విజేందర్ సాగర్, ఏల్చల దత్తాత్రయ, గీతా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సంసద్ మహా రత్న అవార్డును అందుకున్న ఎంపి విజయసాయిరెడ్డి



**న్యూఢిల్లీ,కలంకౌంటర్ :** ఉత్తమ పనితీరు కనబరిచిన పార్లమెంటేరియన్లకు ఇచ్చే సంసద్ రత్న అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో పార్లమెంటరీ స్థాయి సంఘం చైర్మన్ హెూదాలో రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నేత విజయ సాయిరెడ్డి ప్రతిష్టాత్మకమైన సంసద్ మహా రత్న (పార్లమెంటరీ మహారత్న) అవార్డును శనివారం ఢిల్లీలో అందుకున్నారు.

## తీవ్ర గాయాలయిన బండికోళ్ల సుబ్బారావుకు శ్యామ్ కిషోర్ చేయూత..



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి మండల పరిధిలోని కొక్కిలిగడ్డ పంచాయతీలో గల బండికోళ్లలంక గ్రామానికి చెందిన బండికోళ్ల సుబ్బారావు కు శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు చేయూతనందించారు. బండికోళ్ల లంక గ్రామానికి చెందిన సుబ్బారావు గత 20 రోజుల క్రితం తాటి చెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు జారి పడిపోయాడు. ఈ ఘటనలో బాధితునికి కాలు రెండు చోట్ల విరిగిపోగా, శరీరం మొత్తం చిన్న చిన్న గాయాలు అయ్యాయి. దీనితో అతని కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటుంది. విషయం తెలుసుకున్న శ్యామ్ కిషోర్ శనివారం తన వంతుగా సుబ్బారావుకు 6 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, సొసైటీ సభ్యులు తోట నరసింహనాయుడు, ఆరవ వార్డు సభ్యురాలు రెబ్బా వరలక్ష్మీ, భూపతి నానిబాబు, పాస్టర్ విలియం కేరి, కే పీటర్, ఆరే ఆదిశేష తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాహిని అధ్యాపకునికి డాక్టరేట్



**తిరువూరు,కలంకౌంటర్ :** స్థానిక శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళాశాలలో గత 12 సంవత్సరాలుగా సహా ఆచార్యుడిగా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న శ్రీ కిరణ్ కుమార్ కుతాడి చేసిన పరిశోధనా వ్యాసం "ఫ్యాక్ట్స్ పరికరాలను ఉపయోగించి ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ పనితీరును మెరుగుపరచడానికి మెటా-హ్యూరిస్టిక్స్ అల్గారిథమ్ అప్లికేషన్ (Application of Meta-Heuristics Algorithm to Enhance the transmission system performance using FACTS devices)ను డాక్టర్ ఎన్.డి.శ్రీధర్ పర్యవేక్షణలో సమర్పించినందున తమిళనాడులోని ప్రభుత్వ అన్నమలై విశ్వవిద్యాలయం పీహెచ్.డి (Ph.D) ప్రదానం చేశారు అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఊటుకూరు సుబ్రహ్మణ్యం, కరస్పాండెంట్ శ్రీ పోట్రు నాగేశ్వరరావు, కోశాధికారి ముత్యాల కిషోర్ బాబు, ప్రిన్సిపాల్, వివిధ విభాగాధిపతులు, సిబ్బంది డాక్టర్ కిరణ్ కుమార్ ని సన్మానించి అభినందనలు తెలిపారు.

## శ్రీ అంకమ్మ తల్లి ఆలయ అనివేటి మండప నిర్మాణానికి రూ 25011/-లు విరాళం



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీ శ్రీ అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు కోట్ల రూపాయలతో మొదటి దశ నిర్మాణం పూర్తయింది. 4 కోట్ల రూపాయలతో నిర్మించే అనివేటి మండపనిర్మాణానికి శనివారం గంగవరపు వెంకటేశ్వర్లు ధర్మపత్ని నాగమణి కుమారులు పవన్ కుమార్ కోడలు అర్చన, అనిల్ కుమార్ కోడలు శ్రీలక్ష్మి రూ 25011/-లు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావు కు అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సహకరించిన భక్తులకు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయి కోటేశ్వరరావు అన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ ను అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి

**బాపట్ల,కలంకౌంటర్ :** ఫిబ్రవరి 8-11 తేదీలలో హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 5వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున 50-54 ప్లస్ ఏజ్ గ్రూప్ విభాగంలో ప్రకాశం జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్ విజయ భాస్కర్ (HC-1843, S.N పాడు పీఎస్) పాల్గొని లాంగ్ జంప్ లో సిల్వర్, ట్రిపుల్ జంప్ లో కాంస్య పతకాలు సాధించి మే నెలల ఆస్ట్రేలియాలో జరగనున్న అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ అర్హత సాధించినందుకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి మెడల్స్ తో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఒకవైపు జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూనే మరోవైపు క్రీడల పట్ల ఆసక్తితో నిరంతరం ప్రాక్టీస్ చేస్తూ జాతీయ స్థాయిలో పతకాలు సాధించి ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ ఖ్యాతిని ఇనుమడింపజేయడం గర్వకారణమని, అలాగే త్వరలో ఆస్ట్రేలియాలో జరగనున్న ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ లో కూడా సత్తా చాటి జిల్లా పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు పెంచాలని కోరారు. జిల్లా పోలీస్ శాఖలో ప్రతిభ గల పోలీస్ సిబ్బంది క్రీడలలో పాల్గొనాలన్నారు.



క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి తగిన గుర్తింపు, ప్రోత్సాహం ఉంటుందని తెలియజేశారు.

## నేడు వైయస్సార్ ముఖద్వారం ప్రారంభోత్సవం





**సింగరాయకొండ,కలంకౌంటర్ :** నేడు ఉదయం 10.00 గంటలకు సింగరాయకొండ లోని శానంపూడి రోడ్డు(హైవే) వద్ద రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిర్మించిన మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖద్వారం ప్రారంభోత్సవం & అలాగే వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం జరుగునని డాక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, ఒంగోలు శాశన సభ్యులు బాలినేని శ్రీనివాస్ రెడ్డి , మంత్రి,కొండేపి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ , వైఎస్ఆర్సిపి రీజినల్ కోఆర్డినేటర్ & ఎమ్మెల్యే శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకయ్యమ్మ, జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు & ఏపీఐఐసి చైర్మన్ జంకే వెంకట రెడ్డి తదితర ముఖ్య నేతలు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కొండపి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఎంపీపీలు, జడ్పీటీసీ లు , వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, జె సి ఎస్ కన్వీనర్ల,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు పిఎసిఎస్ త్రి మెన్ కమిటీసభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సోషల్ మీడియా ప్రతినిధులు, వైస్సార్సీపీ అభిమానులు, రాష్ట్ర-మండల-జిల్లా స్థాయి పదవిలో ఉన్న నాయకులు కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్ లు అందరూ తప్పక హాజరు కావలసిందిగా డాక్టర్ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మాట తప్పిన ముఖ్యమంత్రి జగన్..

**● ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి కట్ట దుర్గా స్వామి**




**బంటుమిల్లి,కలంకౌంటర్ :** ప్రజా సంకల్ప యాత్రలో నిరుద్యోగులకు ఈనాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆనాడు ప్రభుత్వ శాఖల్లో ఉన్న ప్రతి ఉద్యోగాన్ని భర్తీ చేస్తానని మాట ఇచ్చి నాలుగు సంవత్సరాలు అయినా భర్తీ చేయకుండా మాట తప్పారని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కట్ట దుర్గ స్వామి విమర్శించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ)బంటుమిల్లి శాఖ ఆధ్వర్యంలో శనివారం జరిగిన పాత్రికేయ సమావేశంలో దుర్గ స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 6100 డీఎస్సీ పోస్టులు ప్రకటించిగా మరో కపటం నాటకానికి లేపారని అన్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి నిరుద్యోగులు విద్యార్థులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి పంథా మార్చుకుని నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఏబీవీపీ బంటుమిల్లి శాఖ ఆధ్వర్యంలో బంటుమిల్లి పంచాయతి ఆఫీసు దగ్గర ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి కొంత జ్ఞానాన్ని ఇవ్వాలని కోరుతూ ఏబీవీపీ కార్యకర్తలు వినతి పత్రం అందజేశారు. 2024 ఎన్నికల్లో వైసీపీప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి తాడేపల్లి ప్యాలెస్ కే పరిమితం చేస్తారని అన్నారు . ఈ కార్యక్రమంలో బంటుమిల్లి పట్టణ కార్యదర్శి వరుణ్ తేజ్,ఈశ్వర లక్ష్మణ్,, నరసింహ,హేమంత్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆదాయం రూ 6,47,178/-లు



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు నియోజకవర్గం మాలకొండలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆదాయం రూ 6,47,178/-లు వచ్చాయని ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి కే బీ శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ మాల్యా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి పంచామృతాభిషేకం, హెూమం, అష్టోత్తరం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవోడు కేబీ శ్రీనివాసరావు స్వయంగా దగ్గరుండి అన్నీ ఏర్పాట్లు చేశారు . ఆలయ ఈవో అన్న ప్రసాదం వద్దనే ఉండి అన్న ప్రసాదం వద్ద భక్తులకి అన్న ప్రసాదం అందే విధానాన్ని పర్యవేక్షించారు. భక్తులు పొంగళ్ళు పెట్టి స్వామివారికి నైవేద్యం సమర్పించుకున్నారు. అన్న ప్రసాదానికి భక్తులు రూ 2,09,668/-లు విరాళాలు అందజేశారు. వి వి పాలెం ఎస్సై మహేంద్ర నాయక్ భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా తన సిబ్బందితో విధులు నిర్వహించారు.

## యూట్యూబ్ లో " నమస్తే సేట్ జీ " విడుదల




**హైదరాబాద్,కలంకౌంటర్ :** ఆర్యవైశ్యుల లైఫ్ స్టయిల్, కిరాణా షాపు వ్యక్తుల జీవన విధానం గురించి తల్లాడ సాయికృష్ణ డైరెక్టర్ గా హీరో గా, స్వప్న చౌదరి, శోభన్ బాబు, చింతల శ్రీనివాస్ లు నటించిన ఈ సినిమా 2022 న థియేటర్ లో విడుదలై మంచి రెస్పాన్స్ పొందింది. ఈ సినిమా ఇప్పుడు యూట్యూబ్ లో విడుదలైన సందర్భంగా కలం కౌంటర్ తో మాట్లాడుతూ మంచి కంటెంట్ ఉన్న సినిమా ని ప్రేక్షకులు ఎల్లప్పుడూ ఆదరిస్తారని , అలానే మా నమస్తే సేట్ జీ సినిమా ని సైతం ఇప్పుడు యూట్యూబ్ లో వీక్షించి మమ్మల్ని ఆశీర్వదిస్తారని కోరుతూ అలానే ధాతలు ఎవరైనా సహాయం అందించాలి ఈ సినిమా కోసం అంటే 9948625580 నంబర్ కి కాల్ చేసి సహాయం అందించి మరిన్ని సినిమాలు తీసేలా తోడ్పడతాయి అని తల్లాడ సాయికృష్ణ అన్నారు.




**తిరువూరు శ్రీ వాహినీ ఇంజినీరింగ్ కళాశాలలో పిల్లల పండుగ సందడి సందడిగా ప్రారంభమైంది. తిరువూరు ద్వితీయ బాలోత్సవంలో 2000 మంది బాల బాలికలు పాల్గొని తమలోని దాగివున్న కళానైపుణ్యం ను ప్రదర్శిస్తు న్నారు.**

**-తిరువూరు,కలంకౌంటర్ :**

# లిఫ్ట్ ఏర్పాటు పనులకు చర్యలు తీసుకోవాలి

● బీ.సీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం వినతిపత్రం



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం రైల్వే స్టేషన్ లో ప్రయాణికుల సౌకర్యార్థం త్వరితగతిన లిఫ్ట్ ఏర్పాటు పనులకు చర్యలు తీసుకోవాలని రైల్వే స్టేషన్ మాస్టర్ పి. నాగేశ్వరరావు కు, బీ.సీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ రైల్వే స్టేషన్లో ప్లాట్ఫారంలు మారుటకు దివ్యాంగులు, వృద్ధులు,పిల్లలు మొదలగు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లనేని బాలసౌరికి సంబంధిత అంశంపై వినతి పత్రం సమర్పించామన్నారు. వెంటనే స్పందించిన బాలసౌరి అమృత్ స్టేషన్ పథకం కింద లిఫ్ట్ సౌకర్యంతో పాటు ఎస్కలేటర్, ప్లాట్ఫారంపై షెల్టర్ల నిర్మాణం, స్టేషన్ ఎలివేషన్ వంటి సదుపాయాల నిమిత్తం రూ.25 కోట్లతో చర్యలు తీసుకుంటున్నట్లుగా పత్రికలో వార్త ప్రచురితమైన సంగతిని ఆయన గుర్తు చేశారు. దీనిపై పనులను వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని స్టేషన్ మాస్టర్ కి వినతిపత్రం సమర్పించామన్నారు. ఈనెల 26న అమృత్ స్టేషన్ పథకాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ గా పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభిస్తారని రైల్వేస్టేషన్ మాస్టర్ వివరించారని శేకుబోయిన తెలిపారు. ఈ కార్యక్రమంలోజోగి శివ,కోమటి శ్రీను,బెల్లంకొండ రవి, నిక్కు రాధాకృష్ణ, మురాల వెంకటేశ్వరరావు, జన్ను గోవిందు, ఎం. గోపి కృష్ణ, తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

# దేశ చరిత్ర భావి తరాలకు తెలియజేయాలి





**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** మన ధర్మం, మన దేశ చరిత్ర, పురాణ ఇతిహాసాలు, స్వాతంత్రం కోసం శ్రమించిన నాయకుల జీవిత విశేషాలు భావితరాలకు తెలియజేయడం మన కర్తవ్యం. బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో భాగ్యలహరి అను పేరుతో బాలాజీ విద్యాలయంలోని విద్యార్థులకు మన ధర్మం యొక్క విశిష్టత, రామాయణం, భారతం, భాగవతం తదితర పురాణ గ్రంథాలపై , మహనీయుల జీవిత విశేషాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ పరీక్షా పోటీలు లినిర్వహించి, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు, వేమూరి రామకృష్ణారావు, ఉపాధ్యక్షుడు, హిందూ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్, ఏ ఆర్ కె మూర్తిలు మాట్లాడుతూ మన భావితరాలకు విద్యార్థి దశ నుండి మన ధర్మం, రామాయణం, భారతం, భాగవతం లాంటి పురాణ గ్రంథాలపై అవగాహన కల్పించేందుకు, మన దేశ చరిత్ర, స్వతంత్ర ఉద్యమం కోసం పోరాటం చేసిన మహనీయుల జీవిత విశేషాలు విద్యార్థులకు తెలిపే విధంగా భాగ్యలహరి అనే పేరుతో సదరు అంశాలపై విద్యార్థులకు పరీక్షా పోటీలు నిర్వహించడం జరిగిందిఅన్నారు. ముఖ్యంగా రామాయణం, భారతం, భాగవతం లాంటి ముఖ్య పురాణ విశేషాలను, మహనీయుల జీవిత విశేషాలను మన భావితరాల వారికి తెలియజేసేందుకు బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో అన్ని స్కూల్స్, కాలేజీలలోని విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, విద్యార్థులను ప్రోత్సహిస్తూ బహుమతులు, సర్టిఫికెట్స్ విద్యార్థులకు ఇవ్వడం జరుగు తోందిఅన్నారు. బ్రాహ్మణ సేవా సంఘం భాగ్యలహరి పేరుతో నిర్వహించే పోటీలలో భాగంగా బాలాజీ విద్యాలయంలో నిర్వహించిన పరీక్షా పోటీలలో బాలాజీ విద్యాలయం ప్రిన్సిపాల్ కొమరగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎస్ ఈశ్వరి దేవి ఆధ్వర్యంలో పరీక్ష పోటీలు నిర్వహించి, విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది, వింజమూరి శివరాం, కోశాధికారి, మోపర్తి సుబ్రమణ్యం,నాయకులు, పి. వి. ఫణి కుమార్, వడ్లమన్నాటి మారుతి దివాకర్, వియు ప్రభూజి, ఏ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పొన్నూరు కు తిరుమల లో అరుదైన గౌరవం





**ఒంగోలు,కలంకౌంటర్ :** తిరుమల తిరుపతి దేవస్థానాలలో శుక్రవారం నిర్వహించిన రథసప్తమి వేడుకలలో ఒంగోలుకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులకు అరుదైన గౌరవం దక్కింది. రథసప్తమి సందర్భంగా ఒకే రోజు నిర్వహించే ఏడు వాహన సేవలలో మూడువాహన సేవలకు పొన్నూరు శ్రీనివాస్ వ్యాఖ్యానాన్ని అందించారు. తిరుపతిలోని గోవిందరాజ స్వామి దేవస్థానంలో ఉదయం హంస వాహన సేవకు ప్రత్యక్ష వ్యాఖ్యానం చేశారు. అలానే తిరుమల కొండపై జరిగిన రథసప్తమి వేడుకలలో సాయంత్రం కల్పవృక్ష వాహన సేవకు, రాత్రి చంద్రప్రభ వాహన సేవకు పొన్నూరు వేంకట శ్రీనివాసులు ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని అందించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ పుణ్యక్షేత్రంగా భాషిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానాలలో వేలాది భక్త జన సందోహం మధ్య తన వ్యాఖ్యాన మాధుర్యాన్ని అందించిన పొన్నూరు వెంకట శ్రీనివాసులు పలువురు ఆధ్యాత్మిక వేత్తలు అభినందించారు. గతంలో కూడా శ్రీశైల పుణ్య క్షేత్రంలో శివరాత్రి సందర్భంగా నిర్వహించిన పాగాలంకరణ సేవకు, దసరా సందర్భంగా ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ దేవస్థానంలో ఉపన్యాసం చేసి జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్న పొన్నూరు వేంకట శ్రీనివాసులు ను ప్రకాశంజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి, కోశాధికారి కె.వి.రమణారెడ్డి, సంఘ సభ్యులు, అన్నమయ్య సంగీత సంస్థ అధ్యక్షులు ఐ. మురళీకృష్ణ, ఎల్లన సాహితీ సంస్థ అధ్యక్షులు మైనంపాటి సాయికుమార్, ముస్లిం రచయితల సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్ జాన్, గీతామందిరం భక్తబృందం అభినందించారు.

# కూలిపోయిన వంతెన నిర్మాణ పనులు చేపట్టాలి: టిడిపి, జనసేన నేతలు

**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి మండలం మోపిదేవి పంచాయతీ శివారు రావివారిపాలెం నూకాలమ్మ తల్లి దేవస్థానానికి వెళ్లే దారిలో గల 11/1 బ్రాంచ్ కాలువ వంతెన నిర్మాణ పనులు చేపట్టాలని ఎంపీడీవో కే శ్రీనివాసరావుకు టిడిపి జనసేన నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కృష్ణాజిల్లా మోపిదేవి మండలం మోపిదేవి పంచాయతీ పరిధిలోని రావివారిపాలెం వద్ద 11/1 బ్రాంచ్ కాలువ పై ఉన్న వంతెన శుక్రవారం అధిక లోడుతో లారీ వెళుతుండగా వంతెన కూలిపోవడం జరిగినది. ఈ వంతెన మార్గము 11/1 బ్రాంచ్ కాలువ నీరు దిగువన 5, ఎకరాలకు సాగునీరు అందిస్తుండగా వందల ఎకరాల పంట దిగుబడులు ఈ మార్గము ద్వారా రైతులు రవాణా చేసుకోవాల్సి ఉన్నది. ప్రస్తుతం వంతెన కూలిపోవడం వలన దిగువ ఆయకట్టు రైతులకు సాగునీరు అందే సదుపాయం లేదు. రావివారిపాలెం నుకాలమ్మ ఆలయం పరిధిలో ఉన్న వందల ఎకరాల పంటల దిగుబడులు చేరవేసుకునేందుకు ఇబ్బందికరంగా ఉన్నది కావున తమరు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వంతెన నిర్మాణం తక్షణమే చేపట్టేలా చర్యలు తీసుకోవలసినదిగా రైతుల తరఫున టిడిపి, జనసేన పార్టీలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడకుదురు జనార్ధన్ రావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు పూషడపు రత్న గోపాల్, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి రావి రత్నగిరి, ఎంపీటీసీ సభ్యులు కొమ్ము పవన్ కుమార్, మండల కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, జిల్లా టిడిపి రైతు నాయకులు గవిని శివరామకృష్ణ, కొక్కిలిగడ్డ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, మరియు టిడిపి,జనసేన పార్టీ



నాయకులు కామిశెట్టి శ్రీనివాసరావు, బళ్లా ప్రసాద్, మోటుపల్లి జనార్ధన్ రావు, నందిగం శంకర్, కనకయ్య, సనక గౌరీ శంకర్, పుట్టి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

# గుక్కెడు రక్షిత నీరు ఇవ్వలేని దుస్థితిలో వైసీపీ పాలన

● జనసేన పార్టీ నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్





**గుంటూరు,కలంకౌంటర్ :** వైసీపీ నియంతృత్వ ధోరణిపై ప్రజల్లో సైతం అగ్రహజ్వాలాలు పెల్లుబికుతున్నాయని , వైసీపీ ప్రజా కంఠక పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయటమే అందరి లక్ష్యం కావాలని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా 55 డివిజన్ అధ్యక్షుడు కొనిదేటి కిషోర్ ఆధ్వర్యంలో డొంకరోడ్డు పరిసర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ప్రజలతో ముఖాముఖి అయ్యారు. స్థానిక సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యుడుకి పదేళ్లు శాసనసభ్యుడిగా అధికారం ఇచ్చినా కనీస మౌళిక సదుపాయాలు కల్పించలేకపోయాడని విమర్శించారు. కనీసం ప్రజలకి తాగేందుకు రక్షిత మంచినీరు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారని దుయ్యబట్టారు. రకరకాల డ్రామాలాడుతూ నటనలో కమల్ హాసన్ ని మించిపోయాడని ఎద్దేవా చేశారు. ఎన్నికలు అతి సమీపంలోనే ఉన్నాయని ప్రజలెవరూ కూడా ఏమరు పాటుగా ఉండొద్దన్నారు. మూడు నెలల్లో రాష్ట్రంలో రాజకీయంగా పెనుమార్పులు రానున్నాయని. మంచి పాలకులను ఎన్నుకోవాలని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఆల్ల హరి , టిడిపి నాయకులు సౌపతి రత్నం , టిడిపి డివిజన్ ప్రెసిడెంట్ నవీన్,ఉప్పుటూరి వెంకట్ గారు,పట్టణ ఉపాధ్యక్షులు చింతా రేణుకా రాజు, కార్పొరేటర్లు దాసరి లక్ష్మి దుర్గ, యర్రంశెట్టి పద్మావతి , గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు బిట్రగుంట మల్లికా, బందెల నవీన్ బాబు, స్థానిక డివిజన్ అధ్యక్షులు కొడిదెటి కిషోర్ , కార్మిక నాయకుడు సోమి ఉదయ్, నగర ప్రధాన కార్యదర్శులు సూరిశెట్టి ఉదయ్,యడ్ల నాగమల్లేశ్వరరావు , పావులూరి కోటేశ్వరరావు, తిరుమలశెట్టి కిట్టు, నగర కార్యదర్శి కలగంటి త్రిపురా కుమార్, జలగం మల్లేశ్వరి , 3వ డివిజన్ అధ్యక్షులు మాదాసు శేఖర్, 8వ డివిజన్ అధ్యక్షులు జడ సురేష్, గడదాసు అరుణ పాకనాటి రమాదేవి , శ్రీపతి భూషయ్య, మహంకాళి శ్రీనివాస్ రావు, నాదెండ్ల రాము, మెహబూబ్ బాషా , 51వ డివిజన్ అధ్యక్షులు గాజుల రమేష్ , 9వ డివిజన్ అధ్యక్షులు గట్టు శ్రీకాంత్ , 44వ డివిజన్ అధ్యక్షులు పవన్ వెంకి, 4వ డివిజన్ ప్రెసిడెంట్ శాంతి కుమార్ , 56 వ డివిజన్ ప్రెసిడెంట్ పులిగడ్డ నాగేశ్వరరావు ,జనసైనికులు వీరమహిళలు , తదితరులు పాల్గొన్నారు

# రూ.30 కోట్లు వ్యయంతో పంగలూరు సీతమ్మ మాల్ నిర్మాణం నేడు భూమి పూజ

**తిరుపతి,కలంకౌంటర్ :** తిరుపతి నగరంలో పంగులూరు సీతమ్మ భూముల్లో సుమారు 30 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పంగళూరు సీతమ్మ మాల్ నిర్మాణానికి ఆదివారం భూమి పూజ కార్యక్రమం జరుగునున్నట్లు పంగులూరి సీతమ్మ గారి ఆర్యవైశ్య ధర్మసత్రం అధ్యక్షులు పామిడి సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే,టిటిడి చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, గౌరవ అతితులుగాఎంపీ లు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ,మద్దెల గురుమూర్తి, పార్లమెంటు సభ్యులు, మేయర్ ఆర్. శిరీష, డిప్యూటీ మేయ-ర్ భూమన , ప్రత్యేక ఆహ్వానితులుగా గుబ్బా చంద్రశేఖర్, మువ్వల నరసింహులు శెట్టి ,నగర ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘాల నాయకులు హాజరుకానున్నారు

# వైభవంగా శ్రీ గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాలు ప్రారంభం



**తిరుపతి,కలంకౌంటర్ :** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఏడు రోజుల పాటు జరుగనున్న ఈ తెప్పోత్సవాల్లో సాయంత్రం 6.30 నుండి 8 గంటల వరకు శ్రీ కోదండ రామస్వామివారు తెప్పపై విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. మొదటిరోజు సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండ రామస్వామివారు తెప్పపై పుష్కరిణిలో విహరించారు. మొత్తం ఐదు చుట్లు తిరిగి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అదేవిధంగా ఆదివారం పార్థసారథిస్వామివారు తెప్పలపై ఐదు చుట్లు తిరిగి భక్తులను అనుగ్రహిస్తారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు, హరికథ, సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మునికృష్ణ రెడ్డి, సూపరింటెండెంట్ నారాయణ,టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనంజయ, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భయం స్వామి బయోడేటలోనే లేదు నేలపాటి బ్రహ్మయ్య




**పొన్నలూరు, కలంకౌంటర్ :** వైసీపీ లో ఐదుగురు అభ్యర్థులు మారినా స్థానిక ఎమ్మెల్యే స్వామి మాత్రం లోకల్ అంటూ ప్రజల వద్ద నమ్మకాన్ని చురగొన్నారని కొండపి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ నేలపాటి బ్రహ్మయ్య చౌదరి తెలిపారు. శనివారం ఆయన తన నివాసంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే స్వామి మీద వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలను ఖండించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ మంగళగిరి లో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సురేష్ తన అక్రమాలకు అండగా వుండే అధికారులను వేసుకుంటున్నారని ఆరోపించిన విషయం విదితమే. కాగా నేడు వైసీపీ నాయకులు గుమ్మడి కాయ దొంగ ఎవరు అంటే భుజాలు తడుముకున్నట్లు మీరు ఎందుకు ఉల్లికిపడుతున్నారని నిలదీశారు. ఎమ్మెల్యే స్వామి సింగరాయకొండ తహసీల్దార్ కార్యాలయంలో వారం రోజుల వ్యవధిలో ముగ్గురు అధికారులను మార్చి కొత్త వ్యక్తి ని తెచ్చిన విషయం నిజం కాదా. అధికార యంత్రాంగం అడ్డుపెట్టుకొని ఇలా వ్యవహరించడం ఏమౌతుందో వైసీపీ నాయకులే తెలపాలి. గత 20 సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలతో మమకేమై వారి మంచి చెడ్డలు, బాగోగులు చూసే ఎమ్మెల్యే స్వామి ఎక్కడ నియోజకవర్గంలో ఉన్న గ్రామాలని ఇప్పటికీ చూడని మీ మంత్రి ఎక్కడ. మండల ఎస్సి సెల్ నాయకులు గంధం నరసయ్య మాట్లాడుతూ ఇక వైసీపీ నాయకులు అవినీతి గురించి మాట్లాఫుతున్నారు.. అసలు వైస్సార్సీపీ పుట్టుకే అవినీతి సొమ్ముతో వచ్చిందన్న మాట వాస్తవం కాదా... సీబీఐ ఈడీ కేసుల్లో జగన్మోహన్ రెడ్డి ముద్దాయి గా ఉన్న మాట వాస్తవం కాదా అని అడుగుతున్న. ఎమ్మెల్యే స్వామి మరుగుదొడ్ల లో అవినీతి చేసారని గత మీ ఇంచార్జి అశోక్ బాబు చేసిన హడావిడి అంతాఇంతా కాదు. ఏమైంది చేతకాక పారిపోయాడ లేక నిజం నిరూపించలేక మొఖం చాటేశాడా అన్నది మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం.

# 60 అడుగులు వైస్సార్సీపీ జండా ఆవిష్కరణ



**విశాఖపట్నం జిల్లా,కలంకౌంటర్ :** ఉత్తర నియోజకవర్గం పరిధి, 44వ వార్డు కార్పొరేటర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 60 అడుగులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ను ఆవిష్కరించిన ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ వైవి సుబ్బారెడ్డి. ఈ కార్యక్రమంలో మంత్రి,డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ గుడివాడ అమర్నాథ్ , ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కేకే రాజు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి , నగర మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి, డిప్యూటీ మేయర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.





**మచిలీపట్నం లో శనివారం కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ని మర్యాదపూర్వకంగాకలిసిన మాజీ శాసన మండలి సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (సామాజిక న్యాయం) జూపూడి ప్రభాకర్ రావు.**

-మచిలీపట్నం,కలంకౌంటర్ :

# ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం జగన్

● విశాఖ పెందుర్తి నియోజకవర్గం పురుషోత్తపురంలో శంఖారావం సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్








**విశాఖపట్నం,కలంకౌంటర్ :** ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం సీఎం జగన్మోహన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. శనివారం విశాఖ పెందుర్తి నియోజకవర్గం, పురుషోత్తపురంలో, శంఖారావం సభ నిర్వహించారు. ఈ సభల్లో నారా లోకేష్ ప్రసంగించారు. ఏపీకి రాజధాని పేరుతో జగన్ మూడు ముక్కలాటలాడారని మండిపడ్డారు. విశాఖ రాజధాని అంటూ వేల కోట్ల భూములు కొట్టేశారని ఆరోపించారు. ఉత్తరాంధ్రాను మూడు కుటుంబాలు అవినీతి మయంగా చేశారని, వాటిలో ఒకటి మంత్రి బొత్స సత్యనారాయణ. రెండు విజయసాయిరెడ్డి, మూడు వైవీ సుబ్బారెడ్డి కుటుంబాలని చెప్పారు. వీళ్లంతా ఎక్కడ భూములు దొరికినా, గనులు దొరికినా దోచేస్తారని మండిపడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను టీడీపీ కాపాడుకు ంటుందని చెప్పారు. విశాఖకు ఇచ్చిన ఏ హామీలను వైసీపీ ప్రభుత్వం అమలు చేయలేదని ధ్వజమెత్తారు. విశాఖలో ఉన్న భూములను సైతం కబ్జా చేస్తున్నారని చెప్పారు. షుగర్ ఫ్యాక్టరీలను తిరిగి తెరిపిస్తానన్నాడని, ఇంతవరకు ఈ పని కూడా జగన్ చేయలేదని చెప్పారు. యువతకు ఐటీ ఉద్యోగాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చాడని.. ఏపీలో ఉన్న పరిశ్రమలు కూడా పోయే పరిస్థితికి తీసుకొచ్చాడని ధ్వజమెత్తారు. రుషికొండలో రూ. 500 కోట్లతో ఒక ప్యాలెస్ కట్టుకున్నారని చెప్పా రు. వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి, ఆయన తనయుడు కలిసి బాక్సైట్, లాటరైట్ దోచేస్తున్నారని, అలాగే యూజీసీ సొమ్మును సైతం వాడేశారని నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానం లో వేంకటేశ్వరస్వామి కి తులసి అర్చన, కర్పూర హెూమం.

-మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :

## కోటి పార్థివలింగ మహారుద్రాభిషేకానికి చంద్రబాబుకు ఆహ్వానం



**అమరావతి,కలంకౌంటర్ :** కోటి మట్టి శివలింగాలతో జరిగే కోటి పార్థివలింగ మహారుద్రాభిషేకం కార్యక్రమానికి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని పార్టీ సీనియర్ నేత జ్యోతుల నెహ్రూ ఆహ్వానించారు. ఇర్రిపాకలో ఫిబ్రవరి 26 తేదీ నుంచి మార్చి 7 వతేదీ వరకు 11 రోజుల పాటు ఈ కార్యక్రమం జరగనుంది. దీని కోసం మట్టితో కోటి శివలింగాలను సిద్ధం చేస్తున్నారు. ఉండవల్లి నివాసంలో చంద్రబాబు నాయుడుని కలిసిన జ్యోతుల నెహ్రూ కార్యక్రమాన్ని వివరించి ఆహ్వానం అందించారు.

## వైసీపీ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలు

● మొన్నటి వరకు 3..ఇప్పుడు నాలుగో రాజధాని అంటున్నారు

● అవినీతి, నల్లధనం, అక్రమాలతో జగన్ రాజకీయాలు

**బాపట్ల జిల్లా,కలంకౌంటర్ :** అవినీతి, నల్లధనం, అక్రమాలతో జగన్ రాజకీయాలు చేస్తున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలోని ఇంకొల్లులో నిర్వహించిన 'రా.. కదలిరా' బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాజకీయాలను కలుషితం చేసిన వ్యక్తి జగన్ అని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందని.. మరో 52 రోజుల తర్వాత తెదేపా-జనసేన ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జగన్‌కు అభ్యర్థులు దొరక్క సందిగ్ధంలో పడ్డారని, వై నాట్ పులివెందుల అనేదే తమ నినాదమన్నారు. చిల్లర రాజకీయాలు వద్దు. గౌరవంగా రాజకీయాలు చేయడం నేర్చుకోవాలని సూచించారు.

**అడ్డం వస్తే తొక్కుకుని పోతాం :** పోయే ప్రభుత్వాన్ని మోస్తే పోలీసులే మునిగిపోతారు. టీడీపీ సభను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. నోటీసులో ఏం ఉందో చూడకుండా సభ ఆపాలని ఎస్పీ అంటారా? మనం చట్ట ప్రకారం వెళ్తున్నాం.. అడ్డం వస్తే తొక్కుకుని పోతాం. జగన్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఎన్నికలకు ముందే మన గెలుపు ఖాయమైంది. పర్చూరు నియోజకవర్గంలో గ్రానైట్ వ్యాపారులపై వైసీపీ నేతలు కేసులు పెట్టించి వేధించారు. మైనింగ్ అధికారులు వైసీపీ మూకలతో వెళ్లి వ్యాపారులను బెదిరించారు. అధికారం ఉందని ఆంబోతుల మాదిరిగా ఊరు మీద పడ్డారు. గొట్టిపాటి రవికుమార్‌కు రూ.3 వేల కోట్ల జరిమానా విధించారు. చివరకు నేను, పవన్ కల్యాణ్ కూడా వైకాపా బాధితులమే. మాట్లాడితే జగన్ బటన్ నొక్కానని చెబుతున్నారు. అందుకే ఆర్టీసీ, విద్యుత్ ఛార్జీలు పెరిగాయి. చెత్త, నీరు, ఆస్తిపై పన్నులు పెంచారు. మద్యపాన నిషేధం, జాబ్ క్యాలెండర్‌పై జగన్ ఎందుకు బటన్ నొక్కలేదు. జగన్ పెట్టే ప్రతి స్కీమ్ వెనుక స్కామ్ ఉంటుంది. ఇలాంటి దోపిడీ ఎప్పుడూ చూడలేదు. నాలుగో రాజధాని హైదరాబాద్ అంటున్నారు. అమరావతి రాజధాని అని అసెంబ్లీలో చెప్పారు. మాట మార్చి 3 రాజధానులు అన్నారు. ఇప్పుడు నాలుగో రాజధాని హైదరాబాద్ అంటున్నారు. అమరావతి నిర్మాణం ఆపి రాష్ట్రంలో ఉపాధి లేకుండా చేశారు. అమరావతి పూర్తయితే రాష్ట్రం పరిస్థితి మరోలా ఉండేది. ఆనాడు బీజేపీతో విభేదించింది ప్రజల కోసం, రాష్ట్రం కోసమే. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానన్న జగన్ ఎందుకు మౌనంగా ఉన్నారు. కేంద్రం సాయం చేస్తామన్నా తీసుకోలేని పరిస్థితిలో ఉన్నారని చంద్రబాబు చెప్పారు.

## మంగళగిరిలో స్త్రీశక్తి కేంద్రాన్ని సందర్శించిన నారా బ్రహ్మణి





**మంగళగిరి,కలంకౌంటర్ :** మహిళలతో మాట్లాడి వారికి అందుతున్న శిక్షణ గురించి అడిగి తెలుసుకున్న నారా బ్రహ్మణి నారా లోకేష్ నెలకొల్పిన స్త్రీశక్తి ఎంతో మంది నుంచి ప్రశంసలు అందుకుంటుంది. మంగళగిరి మహిళలకు స్త్రీశక్తి ఎంతగానో దోహదపడుతుంది నారా బ్రహ్మణి ఇప్పటికే 47 బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్లు అందించడం జరిగింది. మంగళగిరి, తాడేపల్లి పట్టణాలతో పాటు దుగ్గిరాలలో ప్రతి రోజు 13 బ్యాచ్‌లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. నియోజకవర్గంలోని పేద మహిళల ఆర్థికాభివృద్ధే లోకేష్ లక్ష్యం నిరంతరం మంగళగిరి అభివృద్ధి గురించే నారా లోకేష్ ఆలోచన నియోజకవర్గ ప్రజల కోసం నారా లోకేష్ 27 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. మరో రెండు నెలల్లో మంగళగిరి రూపురేఖలు మారబోతున్నాయి నారా బ్రహ్మణి









వాలంటీర్లకు వందనం కార్యక్రమం లో ఎం ఎల్ ఏ పేర్ని నాని,జిల్లా కలెక్టర్ రాజా బాబు, వైసీపీ నియోజకవర్గం ఇంచార్జి పేర్ని కిట్టు, మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ లు, అధికారులు.

-మచిలీపట్నం,కలంకౌంటర్ :





## శృంగవరపుకోటలో యువనేతకు వినతుల వెల్లువ






**ఎస్.కోట,కలంకౌంటర్ :** శృంగవరపుకోట నియోజకవర్గంలో వివిధ వర్గాల ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. శంఖారావం సభకు ముందు వారు వినతిపత్రాలు సమర్పించారు. కల్లుగీత కార్మికులను వైసీపీ ప్రభుత్వం పట్టించు కోలేదని, టీడీపీ-జనసేన అధికారంలోకి వస్తే ఆదరణ పథకం కింద సైకిల్ తో పాటు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించాలని ఏపీ కల్లుగీత కార్మిక సంఘం ప్రతినిధులు కోరారు. బ్యాంకు లింకేజీ లేకుండా 90శాతం సబ్సీడీతో రుణాలు మంజూరు చేయాలని, తెలంగాణలో మాదిరిగా నీరాకేఫ్ లు ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. కమ్యూనిటీ భవనాల నిర్మాణంతో పాటు నామినే టెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే కల్లుగీత కార్మికులకు వైన్ షాపుల్లో 25 శాతం వాటా కల్పిస్తామనే హామీ పట్ల యువనేతకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ బాలురు, బాలికల వసతి గృహాలు అధ్వానం గా ఉన్నాయని, నూతన వసతి గృహాలు నిర్మించాలని నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ నేతలు కోరారు. కొత్తవలసలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జామిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూ రు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు బడిబస్సు సౌకర్యం కల్పించాలన్నారు. మహిళా పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వంలో గ్రామ రెవెన్యూ సహాయకులు అనేక కష్టాలు పడుతున్నారని, జీతాలు పెంచకపోగా డీఏలు కూడా ఇవ్వడం లేదని వీఆర్ఏ ప్రతినిధుల సంఘం లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఏలకు ప్రమోషన్లు రాక ఇబ్బంది పడుతున్నారని తమరు అధికారంలోకి వస్తే ప్రమోషన్ కోటాను 70శాతానికి పెంచాలని విజ్ఞప్తి చేశారు. జీవో 104 ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో మాదిరిగా వీఆర్ఏలకు విద్యార్హతల ఆధారంగా పే స్కేల్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని సమస్యలను విన్న యువనేత రాబోయే టీడీపీ-జనసేన ప్రభుత్వంలో అన్ని విధాల అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో "బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ" కార్యక్రమంలో ఉత్తమ పనితీరు కనబర్చిన 50 మందికి లోకేష్ చేతుల మీదుగా "ప్రతిభా పురస్కారాలు" అందజేశారు. టీడీపీ ప్రభుత్వం అమలుచేయనున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లిన టీడీపీ శ్రేణులను లోకేష్ అభినందించారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com